ఉండేవారు కదా! బ్రహ్మాబాబాలో బేహద్ వైరాగ్యస్థితి అనేది ప్రత్యక్షంగా చూసారు. కర్మభోగం ఉన్నప్పటికీ కూడా కర్మేంద్రియాలపై అధికారి అయ్యి అంటే రాజఋషి అయ్యి సంపూర్ణస్థితి యొక్క అనుభవం చేయించారు. అందువలనే తండ్రిని అనుసరించండి అని చెప్తున్నారు. మీ రాజ్య అధికారులను, రాజ్య వ్యవహారకర్తలను సదా చూసుకుంటూ ఉండాలి. ఏ రాజ్య కార్యవ్యవహారి ఎక్కడా మోసం చేయకూడదు. మంచిది.

**నలువైపుల ఉన్న సదా రాజఋషి ఆత్మలకు, సదా స్వయం పై రాజ్యం చేసేవారికి, సదా విజయీ అయ్యి నిర్విఘ్న రాజ్యవ్యవహారాన్ని నడిపించే అధికారి ఆత్మలకు, సదా బేహద్ వైరాగ్య వృత్తిలో ఉండే ఋషి కుమారీ, కుమారీలకు, సదా బాబాకి ప్రియంగా అయ్యి అతీతంగా అయ్యి కర్మ చేసే పిల్లలకు సదా బ్రహ్మాబాబాని అనుసరించే నమ్మకదారి పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సిద్ధికి ఆధారం - శ్రేష్ఠవృత్తి...... 6-12-87

**స్వపరివర్తనలో " మొదటి నేను " మరియు సేవలో " మొదటి మీరు " అనే హోలీ హంసలైన బ్రాహ్మణాత్మలతో అవ్యక్త బాప్‌దాదా మాట్లాడుతున్నారు :-**

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన యొక్క హోలీహంసల (పవిత్ర హంసల) సభ చూస్తున్నారు. ప్రతి ఒక్క హోలిహంస తన శ్రేష్ఠస్థితి యొక్క ఆసనంపై విరాజమానమై ఉంది. ఆసనధారి హోలిహంసల సభ కల్పమంతటిలో అలౌకికమైనది మరియు అతీతమైనది. ప్రతి ఒక్క హోలీహంస విశేషతలతో అతి సుందరంగా అలంకరిచబడి ఉంది. విశేషతలే శ్రేష్టఅలంకరణ. . అలంకరించబడిన హోలీహంస ఎంత ప్రియంగా అనిపిస్తుంది? బాప్‌దాదా ప్రతి ఒక్కరి విశేషతల యొక్క అలంకరణ చూసి సంతోషిస్తున్నారు. అందరూ అలంకరించబడి ఉన్నారు. ఎందుకంటే బాప్‌దాదా బ్రాహ్మణ జన్మ ఇస్తూనే చిన్నతనం నుండే " విశేషాత్మ భవ " అనే వరదానాన్ని ఇచ్చారు. నెంబర్‌వారీగా ఉన్నప్పటికీ కూడా చివరి నెంబర్ కూడా విశేషాత్మ. బ్రాహ్మణ జీవితంలోకి రావటం అంటే విశేషాత్మలలోకి వచ్చేసారు. బ్రాహ్మణ పరివారంలో చివరి నెంబర్ అయినా కానీ విశ్వం యొక్క అనేక ఆత్మలలో విశేషమైనది. అందువలనే కొట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అనే మహిమ ఉంది. కనుక బ్రాహ్మణుల సభ అంటే విశేషాత్మల యొక్క సభ.

ఈరోజు బాప్‌దాదా చూస్తున్నారు, విశేషతల అలంకరణ అయితే బాబా అందరికీ ఒకే విధంగా చేసారు కానీ కొందరు ఆ అలంకరణను ధారణ చేసి సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగిస్తున్నారు. మరియు కొందరు ధారణ చేయటంలేదు. కొందరు సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగించటం లేదు. ఏవిధంగా అయితే ఈ రోజుల్లో రాయల్ ఫ్యామిలీ వారు (ఉన్నతమైన కుటుంబం) సమయానుసారంగా అలంకరణ చేసుకుంటారు కదా ఎంత బావుంటారు! ఎటువంటి సమయమో ఆవిధమైన అలంకరణ చేసుకోవాలి వారినే జ్ఞానస్వరూపులు అని అంటారు. ఈ రోజుల్లో అలంకరణకు వేర్వేరు సెట్స్ పెట్టుకుంటున్నారు కదా! మరి బాప్‌దాదా

Created by Universal Document Converter

కూడా విశేషతల యొక్క మరియు శ్రేష్టగుణాల ఎన్ని రకాలైన సెట్స్ ఇచ్చారు! ఎంత విలువైన అలంకారాలు ఉన్నా కానీ సమయానుసారంగా అలంకరించుకోకపోతే ఎలా ఉంటుంది? ఇలా విశేషతల యొక్క, గుణాల యొక్క, శక్తుల యొక్క మరియు జ్ఞానరత్నాల అలంకారాలు బాబా అందరికీ ఇచ్చారు. కానీ సమయానికి ఉపయోగించడంలో నెంబర్‌వారీగా అవుతున్నారు. ఈ అలంకరణలన్నీ ఉన్నాయి కానీ ప్రతి ఒక్క విశేషత లేదా గుణం యొక్క గొప్పతనం సమయం అనుసరించి ఉంటుంది. అవి ఉన్నప్పటికీ సమయానికి కార్యంలో ఉపయోగించకపోతే విలువైనవి అయినప్పటికీ విలువ ఉండదు. ఏ సమయంలో ఏ విశేషత ధారణ చేయాలో అది ధారణ చేసినప్పుడే ఆ విశేషతకే విలువ ఉంటుంది.ఏ విధంగా అయితే హంస రాళ్ళు మరియు రత్నాలు రెండింటిని పరిశీలించి వేర్వేరుగా ధారణ చేస్తుంది. రాళ్ళను వదిలేస్తుంది. రత్నాలను మరియు ముత్యాలను ధారణ చేస్తుంది. హోలీహంస అంటే సమయప్రమాణంగా విశేషత లేదా గుణాలని పరిశీలించి ఆ సమయంలోనే ఉపయోగించాలి.వారినే పరిశీలించే శక్తి మరియు నిర్ణయశక్తి కలిగిన హోలీహంస అని అంటారు.కనుక పరిశీలించటం మరియు నిర్ణయం చేయటం, ఈ రెండు శక్తులు నెంబర్‌ని ముందుకు తీసుకువెళ్తాయి. ఎప్పుడైతే ఈ రెండు శక్తులు ధారణ అవుతాయో అప్పుడు సమయప్రమాణంగా ఆ విశేషత ద్వారా కార్యం చేస్తారు. కనుక ప్రతి ఒక్క హోలీహంస మీ యొక్క ఈ రెండు శక్తులను పరిశీలించుకోండి. ఈ రెండు శక్తులు సమయానికి మోసం చేయటం లేదు కదా?ఒకవేళ సమయం గడిచిపోయిన తర్వాత పరిశీలించుకున్నారు మరియు నిర్ణయించుకున్నా కానీ సమయం అయితే గడిచిపోయింది కదా! ఎవరైతే నెంబర్‌వన్ హోలిహంసగా ఉంటారో వారికి ఈ రెండు శక్తులు సమయప్రమాణంగా పని చేస్తాయి.ఒకవేళ సమయం గడిచిపోయిన తర్వాత ఈ రెండు శక్తులు పనిచేస్తే రెండవ నెంబర్‌లోకి వచ్చేస్తారు. మూడవ నెంబర్ విషయం వదిలేయండి. ఎవరి బుద్ధి అయితే సదా పవిత్రంగా ఉంటుందో వారే సమయానికి హంస వలె కార్యం చేయగలరు.

హోలీ యొక్క అర్ధం విన్నారు కదా! ఒకటి హోలీ అంటే పవిత్రత మరియు హిందీలో హోలీ అంటే జరిగిపోయిందేదో జరిగిపోయింది అని అర్థం. కనుక ఎవరి బుద్ధి అయితే హోలీ అంటే స్వచ్ఛంగా ఉంటుందో మరియు సదా ఏ సెకను లేదా ఏ పరిస్థితి జరిగిపోయిందో అది జరిగిపోయింది అనే ఈ అభ్యాసంలో ఉండేవారు సదా హోలీ అంటే ఆత్మిక రంగులో రంగరించబడి ఉంటారు. సదా బాబా సాంగత్యం యొక్క రంగులో రంగరించబడి ఉంటారు. ఒక హోలీ అనే మాట 3 రూపాల ద్వారా ఉపయోగపడుతుంది. ఎవరిలో ఈ 3 విశేషతలు అంటే ఏ హంసలో అయితే ఈ విధి వస్తుందో వారు ప్రతి సమయం సిద్ధిని పొందుతారు. కనుక ఈ రోజు బాప్‌దాదా హోలిహంసల సభలో హోలిహంసలందరిలో ఈ విశేషత చూస్తున్నారు. స్థూలకార్యంలోనైనా లేదా ఆత్మిక కార్యంలోనైనా కానీ రెండింటిలో సఫలతకి ఆధారం పరిశీలించేశక్తి మరియు నిర్ణయశక్తి, ఎవరు సంపర్కంలోకి వచ్చినా ఎప్పటివరకు అయితే వారి భావం మరియు భావనని పరిశీలించరో మరియు పరిశీలించిన తరువాత యదార్థ నిర్ణయం చేయరో అప్పటివరకు వ్యక్తులలో లేదా పరిస్థితులలో సఫలత రాదు. ఎందుకంటే వ్యక్తుల సంబంధంలోకి రావల్సి ఉంటుంది మరియు పరిస్థితులను కూడా దాటాల్సి వస్తుంది. జీవితంలో ఈ రెండు విషయాలు వస్తాయి. కనుక నెంబర్‌వన్ హోలిహంస అంటే రెండు విశేషతలలో సమస్థితి ఉండాలి. అయితే ఈ రోజు ఈ సభ

Created by Universal Document Converter

యొక్క సమాచారం. ఈ సభ కేవలం ఎదురుగా కూర్చున్న వారికే కాదు. బాప్‌దాదా ఎదురుగా మీతో పాటు నలువైపుల పిల్లలు కూడా ప్రత్యక్షం అవుతారు. బేహద్ పరివారం మధ్యలో బాబా కలుసుకుంటున్నారు లేదా ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. బ్రాహ్మణాత్మలందరూ తమ స్మృతిశక్తితో మధువనంలో హాజరౌతారు. మరియు బాప్‌దాదా ఒక విశేష విషయం కూడా చూస్తున్నారు - ప్రతి ఒక్క బిడ్డ యొక్క విధి యొక్క లైన్ మరియు సిద్ధి యొక్క లైన్ ఈ రెండు రేఖలు ఎంత స్పష్టంగా ఉన్నాయి, ఆది నుంచి ఇప్పటివరకు విధి ఎలా ఉంది మరియు విధి యొక్క ఫలస్వరూపంగా సిద్ధి ఎంత లభించింది, రెండు రేఖలు ఎంత స్పష్టంగా మరియు ఎంత పెద్దగా అంటే విధి మరియు సిద్ధి యొక్క ఖాతా యదార్ధ రూపం ద్వారా ఎంత జమ చేసుకున్నారు? విధికి ఆధారం - శ్రేష్టవృత్తి. ఒకవేళ శ్రేష్టవృత్తి ఉంటే విధి కూడా యదార్థంగా ఉంటుంది మరియు యదార్థమైన విధి ఉంటే సిద్ధి కూడా శ్రేష్టంగానే ఉంటుంది.కనుక విధి మరియు సిద్ధికి బీజం - వృత్తి. సదా సోదరులం అనే శ్రేష్టవృత్తి, ఆత్మిక వృత్తి ఇది ముఖ్య విషయమే కానీ వెనువెంట సంపర్కంలోకి వస్తూ ప్రతి ఆత్మపట్ల కళ్యాణం యొక్క , స్నేహం యొక్క , సహయోగం, యొక్క నిస్వార్థస్థితి యొక్క నిర్వికల్పస్థితి యొక్క వృత్తి ఉండాలి. వ్యర్థసంకల్పాల వృత్తి ఉండకూడదు. ఎప్పుడైనా ఏ ఆత్మ పట్ల అయినా వ్యర్థసంకల్పం లేదా వికల్పం యొక్క వృత్తి ఉంటే ఎటువంటి వృత్తియో అటువంటి దృష్టి మరియు అదేవిధంగా ఆ ఆత్మ యొక్క కర్తవ్యం అంటే కర్మ యొక్క సృష్టి కనిపిస్తుంది.అప్పుడప్పుడు పిల్లల విషయాలు వింటున్నారు కూడా మరియు చూస్తున్నారు కూడా. వృత్తి కారణంగా వర్ణన కూడా చేస్తున్నారు.వారు ఎంత మంచి కార్యం చేసినా కానీ వృత్తి వ్యర్థంగా ఉన్న కారణంగా సదా ఆ ఆత్మపట్ల వీరు అలానే ఉంటారు.ఇది అలానే జరుగుతుంది అని మాట్లాడతారు. ఈ వృత్తి వారి కర్మరూపి సృష్టిని కూడా ఆవిధంగానే అనుభవం చేయిస్తుంది.ఎలాఅయితే మీరు ఈ ప్రపంచంలో కళ్ళజోడు యొక్క ఉదాహరణ చెప్తారు కదా! ఏ రంగు కళ్ళజోడు పెట్టుకుంటే అదే రంగు కనిపిస్తుంది అని.ఎటువంటి వృత్తియో అటువంటి దృష్టి ఉంటుంది, దృష్టి సృష్టిని మారుస్తుంది. ఒకవేళ వృత్తి యొక్క బీజం సదా శ్రేష్టంగా ఉంటే విధి మరియు సిద్ధి సఫలతాపూర్వకంగా ఉంటాయి. కనుక మొదటి వృత్తి యొక్క ఆధారాన్ని పరిశీలించుకోండి. దీనినే శ్రేష్టవృత్తి అంటారు. సబంధ,సంపర్కాలో ఒకవేళ శ్రేష్టవృత్తికి బదులు ఏదైనా కల్తీ కలిస్తే ఎంత విధిపూర్వకంగా కార్యం చేసినా కానీ దానికి సిద్ధి లభించదు ఎందుకంటే బీజం - వృత్తి మరియు విధి అంటే వృక్షం మరియు సిద్ధి అంటే ఫలం. ఒకవేళ బీజం బలహీనంగా ఉంటే ఎన్ని ఫలాలు వచ్చినా కానీ సిద్ధిస్వరూప ఫలాలుగా ఉండవు. ఈ వృత్తి మరియు విధిపై బాప్‌దాదా పిల్లల గురించి ఒక విశేషమైన ఆత్మిక సంభాషణ చేస్తున్నారు.

స్వఉన్నతి గురించి మరియు సేవాసఫలత గురించి ఒక రమణీయమైన స్లోగన్ (సూక్తి) ఆత్మిక సంభాషణలో చెప్తున్నారు. మీరందరూ కూడా ఈ స్లోగన్ ఒకరికొకరు చెప్పుకుంటారు. ప్రతి కార్యంలో “మొదట మీరు” ఈ సూక్తి స్మృతి ఉంది కదా? 1.“మొదట మీరు” 2.“మొదట నేను” ఈ రెండూ అవసరమే. కానీ బాప్‌దాదా ఆత్మిక సంభాషణ చేస్తూ నవ్వుతున్నారు. ఎక్కడ “మొదట నేను” అనాలో అక్కడ “మొదట మీరు” అంటున్నారు మరియు ఎక్కడ “మొదట మీరు” అనాలో అక్కడ “మొదట నేను” అంటున్నారు. ఇలా మార్చేస్తున్నారు. ఏదైనా స్వపరివర్తన విషయం వస్తే “మొదట మీరు ” అంటున్నారు, వీరు మారితే నేను మారుతాను అంటారు. కనుక దీనిలో

Created by Universal Document Converter

“ మొదట మీరు ” అయ్యింది కదా! ఎప్పుడైనా ఏదైనా సేవ లేదా ఏదైనా పరిస్థితి ఎదుర్కోవలసి వస్తే “ నేను మొదట ” ఉండాలి, నాకు కూడా ఏదోకటి కావాలి అని ప్రయత్నం చేస్తున్నారు. ఎక్కడ “ మొదట మీరు ” అనాలో అక్కడ “ నేను ” అంటున్నారు. సదా స్వమానంలో స్థితులై ఇతరులకి గౌరవం ఇవ్వటం అంటే “ మొదట మీరు ” అనటం. కేవలం నోటితో మొదట మీరు అని మరలా కర్మలో తేడాగా ఉండకూడదు. స్వమానంలో స్థితులై స్వమానం ఇవ్వాలి. స్వమానం ఇచ్చేవారి లేదా స్వమానంలో స్థితులైన వారి గుర్తు ఏమిటి?దానిలో సదా 2 విషయాలు సదా పరిశీలించుకోండి.

1. అభిమానం యొక్క వృత్తి 2. అవమానం యొక్క వృత్తి. ఎవరైతే స్వమానంలో స్థితులవుతారో మరియు ఇతరులకి స్వమానం ఇస్తారో వారిలో ఈ అభిమానం యొక్క వృత్తి, అవమానం యొక్క వృత్తి రెండూ ఉండవు.వీరు ఇలాగే చేస్తారు, అది అలాగే జరుగుతుంది, ఇలా అనటం కూడా రాయల్‌రూపంతో ఆ ఆత్మలను అవమానపరిచినట్లు. స్వమానంలో స్థితులై స్వమానం ఇవ్వటాన్నే “ మొదట మీరు ” అనటం అని అంటారు. అర్థమైందా? మరియు స్వ ఉన్నతి విషయంలో సదా “ మొదటి నేను అనే స్లోగన్ స్మృతి ఉంటే ఫలితం ఏమి వస్తుంది? మొదట నేను అంటే నెంబర్‌వన్ అర్జునిడిగా అవ్వటం. అర్జునుడు అంటే విశేషాత్మ, అతీతాత్మ, అలౌకిక ఆత్మ, అలౌకిక విశేషాత్మ. ఎలా అయితే బ్రహ్మాబాబా సదా మొదట నేను అనే సూక్తి ద్వారా నెంబర్‌వన్ అర్జునిడిగా అయ్యారు. నెంబర్‌వన్ అంటే నెంబర్‌వన్ డివిజన్. నెంబర్‌వన్ అయితే ఒక్కరే ఉంటారు. ఈ రెండు సూక్తులు తప్పకుండా అవసరం కానీ నెంబర్ దేని ఆధారంగా తయారవుతుందో చెప్పాను కదా! సమయానుసారంగా విశేషతను కార్యంలో ఉపయోగించకపోతే నెంబర్ ముందు,వెనుక అవుతుంది.ఎవరైతే సమయానికి కార్యంలో ఉపయోగిస్తారో వారు విజయం పొందుతారు అంటే వన్‌గా అవుతారు.కనుక ఇది పరిశీలన చేసుకోండి. ఎందుకంటే ఈ సంవత్సరం స్వ పరిశీలన విషయాలు చెప్తున్నాను. రకరకాల విషయాలు చెప్పాను కదా? కనుక ఈ రోజు ఈ విషయాలు పరిశీలించుకోండి – “ మీరు ” అనడానికి బదులు “ నేను ”, “ నేను ” అనడానికి బదులు “మీరు” అనటం లేదు కదా? దీనినే యదార్థవిధి అంటారు. ఎక్కడ యదార్థ విధి ఉంటుందో అక్కడ సిద్ధి తప్పకుండా లభిస్తుంది. ఈ వృత్తి యొక్క విధి చెప్పాను కదా! రెండు విషయాలు పరిశీలించుకోవాలి – అభిమానం యొక్క వృత్తి ఉండకూడదు, అవమానం యొక్క వృత్తి ఉండకూడదు. ఎక్కడ ఈ రెండూ అప్రాప్తిగా ఉంటాయో అక్కడ స్వమానం యొక్క ప్రాప్తి లభిస్తుంది. మీరు చెప్పినా, చెప్పకపోయినా, ఆలోచించినా,ఆలోచించకపోయినా కానీ వ్యక్తి, మరియు ప్రకృతి ఇద్దరు స్వతహాగానే సన్మానాన్ని ఇస్తూ ఉంటారు. సంకల్పంలో అయినా సన్మానం పొందాలనే కోరిక ఉంటే స్వమానం లభించదు నిర్మాణంగా అవ్వటం అంటే “మొదట మీరు” అనాలి. నిర్మాణ స్థితి స్వతహాగానే సన్మానాన్ని ఇస్తుంది. స్వమానం యొక్క విషయంలో “మొదట మీరు” అనటం అంటే బాబా సమానంగా అవ్వటం. ఎలా అయితే బ్రహ్మాబాబా సదా స్వమానం ఇవ్వటంలో మొదట జగదంబ సరస్వతి తల్లిని ముందు పెట్టేవారు బ్రహ్మాబాబా వెనుక ఉండేవారు.బ్రహ్మ తల్లి అయినా కానీ స్వమానం ఇవ్వటంలో జగదాంబ తల్లిని ముందు పెట్టారు. ప్రతి కార్యంలో పిల్లలని ముందు ఉంచారు మరియు పురుషార్థం యొక్క స్థితిలో “మొదట నేను” అని ఇంజన్ రూపంలో ఉండేవారు. ఇంజన్ ముందే ఉంటుంది కదా! సదా ఈ సాకారబాబా జీవితంలో చూడండి – ఏది నేను చేస్తానో నన్ను చూసి అందరూ చేస్తారు అనుకునేవారు. విధిలో మరియు స్వఉన్నతిలో కూడా

Created by Universal Document Converter

తీవ్రపురుషార్ధి యొక్క వరుసలో సదా మొదట నేను అనేవారు. ఈరోజు విధి మరియు సిద్ధి యొక్క రేఖలను చూస్తున్నారు అర్థమైందా? వీటిని మార్చేయకండి. వీటిని మార్చేయటం అంటే భాగ్యాన్ని మార్చుకోవటం. సదా హోలీహంస అయ్యి నిర్ణయ శక్తి, పరిశీలించే శక్తిని సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగించే విశాలబుద్ధి అవ్వండి మరియు సదా వృత్తి రూపి బీజాన్ని శ్రేష్టంగా చేసుకుని విధి మరియు సిద్ధిని శ్రేష్టంగా అనుభవం చేసుకుంటూ ముందుకి వెళ్ళండి.

మొదటే చెప్పాను కదా! బాప్‌దాదాకి పిల్లలపై స్నేహం ఉంది. స్నేహానికి గుర్తు ఏమిటి? స్నేహితులు స్నేహితుల లోపాన్ని చూడరు. సదా స్వయాన్ని మరియు స్నేహి ఆత్మను సంపన్నంగా మరియు సమానంగా చూడాలనుకుంటారు. .అర్థమైందా? మాటిమాటికి ధ్యాస ఇప్పించటం, పరిశీలన చేయించటం - ఇదే సంపన్నంగా తయారుచేసే సత్యమైన స్నేహం.

ఇప్పుడు అన్ని వైపుల నుండి పాత పిల్లలు ఎక్కువమంది వచ్చారు. పాతవారు అని ఎవరిని అంటారు, అర్ధం తెలుసా? బాప్‌దాదా అయితే అన్ని విషయాలలో పక్కాగా ఉండేవారిని పాతవారు అని అంటారు. పాతవారు అంటే పక్కాగా ఉండేవారు. అనుభవం కూడా పక్కాగా తయారుచేస్తుంది. మిలనం యొక్క అవకాశం తీసుకోవటంలో కూడా అందరు మొదట నేను, మొదట నేను అంటారు. దీనిలో మొదట మీరు అనమంటే ఒప్పుకుంటారా? మిలనం కోసం మొదట నేను అనుకున్నా పర్వాలేదు కానీ ప్రతి కార్యానికి నియమం ఉంటుంది మరియు ఆ నియమం ద్వారా లాభం కూడా ఉంటుంది. మొదట నేను అని అంటూ వెయ్యిమంది వచ్చేయమని అర్థం కాదు. సాకార సృష్టిలో నియమం కూడా ఉంటుంది మరియు దానిలో ఉండటం ద్వారా లాభం కూడా ఉంటుంది. అవ్యక్త వతనంలో అయితే నియమం యొక్క విషయమే ఉండదు. అవ్యక్తంగా కలుసుకోవటం కష్టం అనిపిస్తుంది కానీ సాకార కలయిక సహజంగా అనిపిస్తుంది. అందువలనే పరుగుపరుగున వస్తున్నారు. కానీ సమయానుసారం ఎంత నియమం ఉంటుందో అంత లాభం ఉంటుంది. బాప్‌దాదా సైగ చేస్తున్నా కానీ ఇప్పుడు ఏమౌతుందో తెలియదు అని అనుకుంటున్నారు. ఒకవేళ ఏదైనా జరిగేది ఉంటే చెప్పి జరగదు. సాకారబాబా అవ్యక్తం అయినప్పుడు చెప్పి అయ్యారా?_అకస్మాత్తుగా జరిగేది అలౌకికంగా, ప్రియంగా ఉంటుంది. అందువలనే బాప్‌దాదా సదా ఎవరెడీగా ఉండండి అని చెప్తున్నారు. ఏది జరుగుతుందో అది మంచిగానే జరుగుతుంది. అర్థమైందా? మంచిది.

**హోలీహంసలకు, విశాల బుద్ధి మరియు శ్రేష్ట స్వచ్ఛబుద్ధి ధారణ చేసే బుద్ధిమంతులైన పిల్లలకు, సర్వశక్తులను సర్వ విశేషతలను సమయప్రమాణంగా కార్యంలో ఉపయోగించే జ్ఞానీ ఆత్మలకు, యోగీ ఆత్మలకు, సదా బాబా సమానంగా సంపన్నంగా అయ్యే ఉత్సాహ, ఉల్లాసాలలో ఉండే సంపన్న పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter